'స్వచ్ఛదనం-పచ్చదనం'లో భాగస్వాములవ్వాలి

బచ్చన్నపేటలో మాట్లాడుతున్న వినోద్‌కుమార్

బచ్చన్నపేట, ఆగస్టు 3 : ఈ నెల 5 నుంచి 9వ తేదీ వరకు గ్రామాల్లో నిర్వహిస్తున్న స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై విజయవంతం చేయాలి మండల ప్రత్యేకాధికారి, డీఏవో వినోద్‌కుమార్ కోరారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామస్థాయిలో పని చేస్తున్న అన్ని శాఖల అధికారులు, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీలు, వీవోఏ, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఆశ వర్కర్లు, ఏఎన్ఎంలు, పంచాయతీ సిబ్బంది , మాజీ సర్పంచ్, ఎంపీటీసీలు భాగస్వాములు కావాలని కోరారు. ప్రతి ఊరు పరిశుభ్రంగా, పచ్చదనంతో నిండిపోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో కృష్ణ, పంచాయతీ కార్యదర్శులు అనిల్‌రాజ్, భరత్‌కుమార్, జేఏబీసీ చక్రధర్, బిల్‌కలెక్టర్ మురళి, అశోక్, కారోబార్ రాజు, అంగన్‌వాడీ టీచర్లు వనజ, జ్యోతి, విజయలక్ష్మి, రజిని, బాలమణి, కౌసల్య, కవిత, హాజీరా పాల్గొన్నారు.

జనగామలో ఆర్యవైశ్య సంఘాల నిరసన..

పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పేరు మార్పునకు సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిపాదనపై ఆగ్రహం

జనగామ, ఆగస్టు 3 (నమస్తే తెలంగాణ) : పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పేరును మార్పు చేయనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో ప్రకటన చేయడంపై శనివారం జనగామలో ఆర్యవైశ్య సంఘాల నిరసన తెలిపాయి. గట్టు వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర నాయకుడు మహంకాళి హరిశ్చంద్రగుప్తా మాట్లాడుతూ 40 ఏళ్ల క్రితం నామకరణం చేసిన పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పేరును మార్పు చేస్తామనే సీఎం ప్రతిపాదించడం సరైంది కాదన్నారు. తెలుగు వారికోసం రాష్ట్రం ఉండాలని 58 రోజులు ఆమర దీక్ష చేసి ప్రాణాలర్పించిన అమరజీవి అని నివాళులర్పించారు. రాష్ట్ర ప్రభుత్వం తన ఆలోచన విరమించుకోకుంటే ఆందోళన ఉధృతం చేస్తామన్నారు. నాయకులు పజ్జూరి గోపయ్య, గంగిశెట్టి ప్రమోద్ కుమార్, జైన రమేశ్, పెద్ది శశిధర్, బెలిదె అంజయ్య, అల్లాడి మహేశ్వర్, శివరామ కృష్ణ, బెలిదె శ్రీధర్, అయిత శ్రీనివాసులు, గట్టు రాధాకిషన్, పబ్బ నాగేశ్వరరావు, ఎర్రం ప్రసాద్, జైన వెంకటరమణ పాల్గొన్నారు.

జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌కు సన్మానం

పావని కుమారిని సన్మానిస్తున్న వెంకటేశ్వర్లు

జనగామ, ఆగస్టు 3 (నమస్తే తెలంగాణ) : జనగామ ప్రభుత్వ కో-ఎడ్యుకేషన్ జూనియర్ కళాశాల నూతన ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు స్వీకరించిన పావని కమారిని కళాశాల సీడీసీ చైర్మన్ గట్టు వెంకటేశ్వర్లు శనివారం సన్మానిం చారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాల అభ్యున్నతికి తన వంతు సహకారం ఉంటుందన్నారు.

ప్రాధాన్యక్రమంలో అభివృద్ధి పనులు : ఎమ్మెల్యే

దేవరుప్పుల, ఆగస్టు 3: పాలకుర్తి నియోజకవర్గంలో ప్రాధాన్యతాక్రమంలో అభివృద్ధి పనులు పూర్తి చేస్తానని ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి అన్నారు. మండంలలోని పలు గ్రామాల్లో శనివారం పర్యటించిన ఆమె అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. యశస్వినీరెడ్డి మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసే దిశలో అడుగులు వేస్తున్నదన్నారు. పాలకుర్తి నియోజకవర్గంలో రిజర్వాయర్లు పూర్తి చేసి రైతులకు సాగు నీరందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. అనంతరం నీర్మాలలో రూ. 50 లక్షలతో వనపర్తికి రోడ్డు, డ్రైనేజీల నిర్మాణం, పోచమ్మ గుడిలో అభివృద్ధి పనులకు ఆమె శంకుస్థాపన చేశారు. సీతారాంపురంలో పోచమ్మ గుడి అభివృద్ధికి రూ. 5 లక్షలు, కామారెడ్డిగూడెంలో రూ. 5లక్షలతో కాటమయ్య గుడికి ప్రహరీగోడ నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం 62 మంది లబ్ధిదారులకు రూ. 17 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నల శ్రీరాం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, బీసీ, ఎస్సీ, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు కాడబోయిన గణేశ్, ఇనుములు నాగరాజు, భూక్యా సజ్జన్, మాజీ మండల అధ్యక్షుడు ఉప్పల సురేష్‌బాబు, నాయకులు కాసారపు ధర్మారెడ్డి, బోనగిరి యాకస్వామి, తోటకూరి పాండుకృష్ణ, రెడ్డిరాజుల రమేశ్, ఓడపల్లి రవీందర్, వంగ దశరథ, దామెర అనిల్, ఓడపల్లి పుల్లయ్య, ఉప్పల ఉప్పలయ్య, వరికెల రతన్, మహ్మద్ జాకీర్ పాల్గొన్నారు.

డీసీపీని ఆశ్రయించిన వృద్ధ దంపతులు

స్టేషన్ ఘన్‌పూర్, ఆగస్టు 3 : అప్పుగా ఇచ్చిన డబ్బులు ఇప్పించాలని కోరుతూ వృద్ధ దంపతులు డీసీపీని ఆశ్రయించారు. శనివారం స్థానిక పోలీస్ స్టేషన్‌కు జనగామ వెస్ట్ జోన్ డీసీపీ రాజమహేందర్‌నాయక్ రాగా డివిజన్ కేంద్రానికి చెందిన గట్టు శ్రీహరి, కొమురమ్మ దంపతులు కలిశారు. బంధువైన వినయ్ తమ వద్ద ఉన్న రూ.లక్ష తీసుకుని ఇవ్వడం లేదని డీసీపీ ముందు ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై స్పందించిన డీసీపీ న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్
SepTeK
★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు.
Cont: 9849145043.
NTW-318996

PUBLIC HEALTH CHEMICALS
టెమీ ఫాస్ 50% EC, మలాతియన్ 50% EC, పైరిత్రమ్ 2% EC, డెల్టామెత్రిన్ 1.25% ULV, MLO ఆయిల్, పైరోసిన్ ఆయిల్ etc.
మునిసిల్ కార్పొరేషన్స్‌కి, గ్రామ పంచాయతీలకి మరియు నగర పంచాయతీలకి సప్లై చేయబడును.
డీలర్స్ మరియు మునిసిపల్ కాంట్రాక్టర్స్ సంప్రదించవలసిన నంబర్లు
9346771599, 8790185234, 9701298656

WANTED
★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899 / 9640468899.
NT-325779-All

FOR SALE

★Shop in Auto Nagar 45 Lakhs (Rs. 9000/- Getting Rent), House in Kasibugga 45 Lakhs (Rs. 6,200/- Getting Rent). Cont: 9492199961.
NTW-314865

HOUSE FOR SALE
★HNK భీమారం మధురనగర్ Road No.3, 160 చ.గలు, W/F, 2 BHK, ఎల్లమ్మ కాలనీ Single Bed Room, 1st Floor 2 BHK. శ్రీ మంజునాథ డెవలపర్స్, సెల్: 9182693193.
NTW-000

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

'ధరణి' దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

- సీసీఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్
- వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌బాషాకు ఆదేశం


వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ షేక్‌రిజ్వాన్ బాషా

జనగామ, ఆగస్టు 3 (నమస్తే తెలంగాణ) : 'ధరణి'లో పెండింగ్ దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ సత్వరమే పరిష్కరించాలని సీసీఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ సూచించారు. పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి చేపట్టాల్సిన చర్యలపై శనివారం హైదరాబాద్ నుంచి ఆయన జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ధరణి సమస్యలను పరిష్కరించేందుకు వీలుగా రూపొందించిన నూతన ఆర్‌వోఆర్ ముసాయిదా బిల్లు-2024పై ప్రజల నుంచి సూచనలు, సలహాలు స్వీకరించేందుకు సీసీఎల్ఏ వెబ్సైట్ (www. ccla.telangana .gov.in) ద్వారా అవకాశం కల్పించామని తెలిపారు. ఈనెల 2 నుంచి 23 వరకు ముసాయిదా బిల్లుపై ప్రజల అభిప్రాయాలను ప్రభుత్వానికి తెలియజేయవచ్చని అన్నారు. అనంతరం ఆయా మండలాల తహసీల్దార్లకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేస్తూ జిల్లాలోని బచ్చన్నపేట, లింగాలఘనపురం, రఘునాథపల్లి, చిల్పూరు, పాలకుర్తి మండలాల్లో ధరణి సమస్యలు ఉన్నాయని, వాటి పరిష్కారానికి ప్రతి సోమవారం మండల స్థాయిలో గ్రీవెన్స్ నిర్వహించాలన్నారు. పెండిం గ్ దరఖాస్తులను ప్రణాళికాబద్ధంగా పరిష్కరించాలని, సీసీఎల్ఏ కమిషనర్ సూచనల మేరకు వీలైనంత త్వరగా పెండెన్సీ పూర్తి చేయాలని కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా సూచించారు. సక్సేషన్, పెండింగ్ మ్యూటేషన్ దరఖాస్తులపై రికార్డులు పరిశీలించి వెంటనే పరిష్కరించాలని, డేటా కరెక్షన్ దరఖాస్తులపై క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టాలన్నారు. ప్రజావాణిలో వచ్చిన అర్జీని తిరస్కరిస్తే కారణాలను పొందుపర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్, స్టేషన్ ఘన్‌పూర్ ఆర్డీవో డీస్‌వెంకన్నపాల్గొన్నారు.

ఎల్ఆర్ఎస్‌కు చర్యలు చేపట్టండి..

సరళీకృత చెల్లింపు పథకం (ఎల్ఆర్ఎస్) ద్వారా భూములు క్రమబద్ధీకరణకు అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్ భాషా తెలిపారు. శనివారం ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, రెవెన్యూ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పురపాలక, పట్టణాభివృద్ధి ప్రధాన కార్యదర్శి దానకిశోర్‌తో కలిసి జిల్లా కలెక్టర్లతో ఎల్ఆర్ఎస్ ద్వారా భూములు క్రమబద్ధీకరణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పలు సూచనలు సలహాలు అందించారు. మున్సిపాలిటీ, గ్రామపంచాయతీల పరిధిలో 61 వేల దరఖాస్తులు క్రమబద్ధీకరణకు రాగా క్షుణ్ణంగా పరిశీలించి మార్గదర్శకాలకు అనుగుణంగా పరిష్కరించాలని సూచించారు. ప్రభుత్వ భూములను కాపాడుతూనే అనుమతి లేని లేఅవుట్లు, ప్లాట్ల క్రమబద్ధీకరణను మూడు దశల్లో ఎల్ఆర్ఎస్ ప్రక్రియను చేపట్టేందుకు వీలుగా కమిటీలను రూపొందించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు పింకేశ్‌కుమార్, రోహిత్‌సింగ్, జనగామ మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

నాటిన మొక్కలను బాధ్యతగా సంరక్షించాలి

మండలాల పర్యటనలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి

పాఠశాలలో మొక్కకు నీళ్లు పోస్తున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి

రఘునాథపల్లి/లింగాలఘనపురం, ఆగస్టు 3: నాటిన ప్రతి మొక్క నూ బాధ్యతగా సంరక్షించుకోవాలని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. శనివారం రఘునాథపల్లి, లింగాలఘనపుం మండలాల్లో ఆయన పర్యటించారు. వెల్ది మోడల్ స్కూల్‌లో శనివారం వన మహోత్సవం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన శ్రీహరి అధికారులతో కలిసి పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాఠశాల ఆవరణలోని పిచ్చి మొక్కలను తొలగించి ఇరువైపులా మొక్కలు నాటాలని సూచించారు. ఉపాధ్యాయులు నాణ్యమైన విద్య బోధించి విద్యార్థుల్లో 10/10 జీపీఏ సాధించేలా కృషి చేయాలని ఆయన కోరారు. పాఠశాలలో డైనింగ్‌హాలు, వాటర్ ప్లాంట్ లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, స్కూల్ మెయిన్ గేట్ నుంచి హాస్టల్ వరకు సీసీ రోడ్డు నిర్మించాలని ప్రిన్సిపాల్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా స్పందించిన శ్రీహరి మూడు నెలల్లో పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వెల్ది నుంచి రఘునాథపల్లి వెళ్లే రోడ్డుకు మరమ్మతులు చేయిస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థుల సౌకర్యార్థం ఆర్టీసీ బస్సులు రెండు ట్రిప్పులు నడిపేలా అధికారులతో మాట్లాడుతానని తెలిపారు. అనంతరం 46 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పింకేశ్‌మార్, డీఆర్‌డీవో మొగులప్ప, జనగామ ఆర్‌డీవో కొమురయ్య, డీఈవో రాము, డీఎల్‌పీవో పార్థసారథి, మండల స్పెషల్ ఆఫీసర్ రాజేందర్, తహసీల్దార్ యుగేందర్, ఏపీవో వెంకటేశ్వర్లు, మాజీ జడ్పీటీసీలు మారుజోడు రాం బాబు, బొల్లం అజయ్, మాజీ ఎంపీపీ వరలక్ష్మి, నాయకులు జగదీష్‌చందర్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చెరువులకు గోదావరి జలాలు తరలిస్తాం

స్టేషన్‌ఘన్‌పూర్ రిజర్వాయర్ నుంచి నవాబుపేట రిజర్వాయర్‌కు ప్రత్యేక కాల్వ నిర్మాణం చేపట్టి చెరువులకు గోదావరి జలాలు తరలిస్తామని ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. లింగాలఘనపురంలో ఆర్డీవో కొమురయ్య అధ్యక్షతన నిర్వహించిన సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కుల పంపిణీలో ఆయన మాట్లాడారు. ఇక్కడి సమస్యలను సీఎం రేవంత్‌రెడ్డికి వివరించి కాల్వ నిర్మాణానికి రూ.160 కోట్లను ప్రతిపాదించగా సానుకూలంగా స్పందించారని కడియం తెలిపారు. రాష్ట్రంలో రూ.2 లక్షల వరకు వ్యవసాయ రుణాలను మాఫీ చేయిస్తున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం 33 మందికి రూ.10.88 లక్షల విలువైన సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను కడియం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వినయలత, ఎంపీడీవో జలేందర్‌రెడ్డి , మాజీ జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి, నాయకులు చిట్ల స్వరూపరాణిభూపాల్‌రెడ్డి, దూసరి గణపతి, దుంబాల భాస్కర్‌రెడ్డి, పోరెడ్డి మల్లారెడ్డి, పోకల శంకరయ్య, గోసంగి కిష్టయ్య, దూసరి సోమనర్సయ్య, మార్పు శ్రీనివాస్‌రెడ్డి, తాటిపాముల రమేశ్, ఏలె మూర్తి పాల్గొన్నారు.

విజయ్‌ని సన్మానిస్తున్న గ్రామస్తులు

బాధ్యతలు చేపట్టిన పంచాయతీ కార్యదర్శులు

జఫర్‌గఢ్, ఆగస్టు 3 : మండలంలోని షాపల్లి, ఒబులాపూర్, తీగారం గ్రామాల పంచాయతీ కార్యదర్శులుగా రఘునాథపల్లి మండలం నుంచి బదిలీపై వచ్చిన కనకం విజయ్, స్టేషన్ ఘన్‌పూర్ మండలం నుంచి వచ్చిన శేఖర్, అశ్విన్‌రెడ్డి శనివారం బాధ్యతలు చేపట్టారు. షాపల్లి పంచాయతీ కార్యదర్శి రాధిక తిడుగు జీపీకి బదిలీ అయ్యారు. తిడుగు కార్యదర్శి స్వప్న లక్ష్మీనాయక్‌తండాకు, లక్ష్మీనాయక్ తండా కార్యదర్శి నవీన్ పాలకుర్తి మండలానికి, తమ్మడపల్లి(ఐ) కార్యదర్శిగా పని చేసిన అశ్విని చిల్పూరుకు బదిలీ అయ్యారు. వీరికి ఆయా గ్రామాల ప్రజలు శుభాకాంక్షలు తెలిపారు.

వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

పాలకుర్తి,ఆగస్టు 3: సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, రోగాల బారిన పడకుండా వ్యక్తిగత శుభ్రత పాటించాలని ఈరవెన్ను క్లస్టర్ ఏఎన్ఎం జీ సునీత అన్నారు. శనివారం మండలంలోని శాతపురంలో ఆశ కార్యకర్తలతో కలిసి వైద్య శిబిరం నిర్వహించారు. వ్యక్తిగత శుభ్రత, మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ, జరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. రోగులను పరీక్షించి ఆవసరమున్న వారికి మందులు పంపిణీ చేశారు. సునీత మాట్లాడుతూ కాచి వడపోసిన నీటిని తాగాలన్నారు. ఈ కార్యక్రమంలో సెకండ్ ఏఎన్ఎం సునం ద, ఆశ కార్యకర్తలు సుమలత, మంజుల, పద్మ పాల్గొన్నారు.

గోదావరి జలాలతో చెరువులు,కుంటలు నింపాలి

బచ్చన్నపేట, ఆగస్టు 3 : గోదావరి జలాలతో మండలంలోని చెరువులు, కుంటలను నింపి ఆన్నదాతలకు అండగా నిలవాలని సర్పంచ్‌ల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు గంగం సతీశ్‌రెడ్డి అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. బీఆర్ఎస్ పాలనలో దేవాదుల కాల్వల ద్వారా గోదావరి జలాలను ఏటా రెండుసార్లు చెరువులు, కుంటలను నింపడంతో పంటల సాగుకు ఇబ్బందులు నెలకొనలేదన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే దుర్భిక్ష ప్రాంతమైన బచ్చన్నపేట మండలంలోని అన్ని గ్రామాల్లో చెరువులు నింపామన్నారు. కాంగ్రెస్ పాలనలో రైతులకు కష్టాలు మళ్లీ మొదలయ్యాయని వివరించారు. ఈసారి వర్షాలు ఆశించినంత లేనందున దేవాదుల కాల్వల ద్వారా చెరువులు, కుంటలు నింపాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ వేముల స్వప్నసాగర్‌గౌడ్, నాయకులు గందమల్ల నరేందర్, బొమ్మెన ఆంజనేయులుగౌడ్, కొండి వెంకట్‌రెడ్డి, షబ్బీర్, మాధవరెడ్డి, మచ్చ సతీశ్, అనిల్‌రెడ్డి, వినోద్ పాల్గొన్నారు.

మనస్తాపంతో ఒకరి ఆత్మహత్య

జఫర్‌గఢ్, ఆగస్టు 3 : మండలంలోని హిమ్మత్‌నగర్ శివారు గువ్వలగూడేనికి చెందిన నీరటి దేవేందర్(28) ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఎస్సై రామ్‌చరణ్ తెలిపిన వివరాల ప్రకారం.. గువ్వలగూడేనికి చెందిన నీరటి దేవేందర్, శిరీషా లకు నాలుగేళ్ల కిత్రం వివాహమైంది. వీరికి పాప, బాబు ఉన్నారు. శనివారం భార్యభర్తలకు గొడవ జరిగింది. దీంతో దేవేందర్ పురుగుల మందు తాగి మృతి చెందాడు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి

ఎమ్మెల్సీ మల్లన్న, ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

పాలకుర్తి రూరల్, ఆగస్టు 3: రాష్ట్రంలో ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేయడమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని ఖమ్మం, నల్లగొండ, వరంగల్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ మల్లన్న, పాలకుర్తి ఎమ్మె ల్యే మామిడాల యశస్వినీరెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ విద్యాలయానికి మహాత్మా హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ ఆధ్వర్యంలో 47 డ్యూయల్ డెస్క్ బెంచీలను అందించారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సన్మానం చేయగా వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. విద్యారంగానికి రాష్ట్ర బడ్జెట్‌లో సీఎం రేవంత్‌రెడ్డి రూ.22 వేలు కోట్లు కేటాయించారన్నారు. విద్యార్థుల కోసం మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. దేశంలో మొదటి సారిగా ఆడబిడ్డలకు చదువు చెప్పిన గొప్ప వ్యక్తి సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. విద్యా రంగానికి తన సీడీఎఫ్ నిధుల నుంచి రూ.కోటి 50లక్షలు కేటాయించానని ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి తెలిపారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో కల్యాణ లక్ష్మి, షాదీముబారక్, సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మహాత్మా హెల్పింగ్ హ్యాండ్స్ వ్యవస్థాపకుడు గంట రవీందర్, ఇన్‌స్పెక్టర్ నాగమల్లు, డీఈవో రామునాయక్, ఎంపీడీవో ఆవుల రాములు, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంఈవో పోతుగంటి నర్సయ్య, పిన్సిపాల్ భైరపాక నవీన, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శోభారాణి, అన్నవజ్జల నర్సింహమూర్తి, ఓరుగంటి రమేశ్, బాలాజీ, ఆదినారాయణ, పులిగణేశ్, ఎర్రబెల్లి రాఘవరావు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం

కొడకండ్ల : ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయమని ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి అన్నారు. శనివారం మండలలోని మొండ్రాయి, హక్య తండ, ఏడునూతులలో పలు అభివృద్ధి పనులకు ఆమె శంకుస్థాపన చేశారు. హక్య తండాలో అమ్మ ఆదర్శ పథకం ద్వారా ఏర్పాటు చేసిన నీటి కుళాయిని ప్రారంభించి పాఠశాల విద్యార్థులకు దుస్తులను పంపిణీ చేశారు. మండల కేంద్రంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సురేశ్‌నాయక్, రాపాక సత్యనారాయణ, రాజేశ్‌నాయక్ పాల్గొన్నారు.

ఎస్సీల రిజర్వేషన్ల పెంపు ఉద్యమంలో ముందుంటా..

ఎమ్మెల్యే కడియం శ్రీహరి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి

జనగామ, ఆగస్టు 3 (నమస్తే తెలంగాణ) : వర్గీకరణపై సుప్రీంకోర్టు చారిత్రాత్మక తీర్పును స్వాగతిస్తున్నానని, ఎస్సీల రిజర్వేషన్లను 15 శాతం నుంచి 18 శాతానికి పెంపు కోసం చేపట్టే మరో పోరాటంలో తాను ముందుంటానని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. శనివారం జనగామలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. మాదిగ ఉపకులాల న్యాయమైన పోరాటానికి సుప్రీంకోర్టు తీర్పు ద్వారా రాజ్యాంగపరమైన హక్కును కల్పించిందన్నారు. ఉద్యమ ఆరంభ సమయం నుంచి తుది తీర్పు వరకు దండోరా, ఎమ్మార్పీఎస్ ఉద్యమం వెంట తాను ఉన్నానని కడియం వెల్లడించారు. మూడు దశాబ్దాల కాలంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో, తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడిన అన్ని ప్రభుత్వాలు వర్గీకరణకు అనుకూలంగా అసెంబ్లీలో తీర్మానాలు చేశాయని గుర్తుచేశారు. తాను మంత్రిగా ఉన్నప్పుడే వర్గీకరణకు చట్టబద్ధత లభించిందని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అమలైందని గుర్తుచేశారు. 2004లో సుప్రీంకోర్టులో పిటిషన్ వేయడంతో రాష్ట్రాలకు వర్గీకరణ చేసే అవకాశం లేదని జీవోను రద్దు చేశారని చెప్పారు. ఉషామెహ్రా కమిషన్ వర్గీకరణ న్యాయబద్ధనమే రాజ్యాంగ సవరణ ద్వారానే చేయాలని కూడా నివేదిక ఇచ్చిందని, అయితే 2004 నుంచి 2024 వరకు కేంద్రంలో ఉన్న ప్రభుత్వాలు వర్గీకరణపై దృష్టి సారించలేదన్నారు. కేంద్ర ప్రభుత్వం వర్గీకరణకు అనుకూలంగా అఫిడెవిట్ ఇచ్చిందని, దానికి అనుగుణంగా తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి సుప్రీంకోర్టులో అఫిడెవిట్ ఇచ్చి ప్రత్యేకంగా న్యాయవాదిని నియమించారని కడియం శ్రీహరి పేర్కొన్నారు. కోర్టు తీర్పును వ్యతిరేకిస్తూ మాట్లాడుతున్న కొందరు ఒకసారి ఆలోచించుకోవాలన్నారు. ఆయన వెంట మాజీ జడ్పీటీసీలు గుడి వంశీధర్‌రెడ్డి, మారుజోడు రాంబాబు, అజయ్, కాంగ్రెస్ నాయకులు నాగేందర్, దిలీప్‌రెడ్డి, నాగరాజు, లింగాల జగదీశ్వర్‌రెడ్డి, దూసరి గణపతి, బోయిని రాజు, తీగల సిద్ధుగౌడ్, పోరెడ్డి మల్లారెడ్డి, కోళ్ల రవి ఉన్నారు.

గంజాయి తరలిస్తున్న వ్యక్తి రిమాండ్

జనగామ వెస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్రనాయక్

వివరాలు వెల్లడిస్తున్న రాజమహేంద్రనాయక్

స్టేషన్ ఘన్‌పూర్, ఆగస్టు 3 : గంజాయిని తరలిస్తున్న వ్యక్తిని రిమాండ్‌కు తరలించినట్లు జనగామ వెస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్రనాయక్ తెలిపారు. శనివారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. డీసీపీ తెలిపిన వివరాల ప్రకారం.. వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు ఏసీపీ ఆధ్వర్యంలో శనివారం మద్యాహ్నం స్థానిక రైల్వే స్టేషన్ వద్ద సీఐ ముస్క రాజు, ఎస్సై వినయ